అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసె నీవుయ్యాల

ప: అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసె నీవుయ్యాల

పలుమారు నుచ్ఛ్వాస పవనమందుండ నీ భావంబు దెలిపె నీ వుయ్యాల

చ: ఉదాయాస్త శైలంబు లోనర కంభములైన వుడుమండలము మోచె నుయ్యాల

అదన ఆకాశ పదము అడ్డొదూలంబైన అఖిలంబు నిండె నీ వుయ్యాల

చ: పదిలముగ వేదములు బంగారు చేరులై పట్టివెరపై తోచెనుయ్యాల

వదలకిటు ధర్మదేవత పీఠమై మిగుల వర్ణింప నరుదాయె వుయ్యాల

చ: మేలు కట్లయి మీకు మేఘమండలమెల్ల మెరుగునకు మెరుగాయె వుయ్యాల

నీల శైలము వంటి నీ మేని కాంతికి నిజమైన తొడవాయె వుయ్యాల

చ: పాలిండ్లు కదలగా పయ్యదలు రాపాడ భామినులు వడినూచు వుయ్యాల

వోలి బ్రహ్మాణ్డములు వొరుగునో యని భీతి నొయ్య నొయ్యనైరి వూచిరుయ్యాల

చ: కమలకును భూసతికి కదలు కదలకు మిమ్ము కౌగలింపగ జేసె నుయ్యాల

అమరాంగనలకు నీ హావ భావ విలాస మందంద చూపె నీ వుయ్యాల

చ: కమలాసనాదులకు కన్నులకు పండుగై గణుతింప నరుదాయె వుయ్యాల

కమనీయ మూర్తి వేంకటశైలపతి నీకు కడువేడుకై వుండె వుయ్యాల

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla